ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



# చివరి దశకు ప్రచారం




- కొన్ని గంటల్లో.. మైకుల మౌనం.. దావతుల జోరు
- ఇంటింటికి మాంసం, బాస్మతి బియ్యం, మద్యం సీసాలు
- మున్సిపాలిటీల్లో వేడెక్కిన రాజకీయాలు
- ప్రధాన పార్టీల నేతలకు సవాల్



**నిజామాబాద్(ప్రజాజ్యోతి)**
బల్దియా ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. మరికొన్ని గంటల్లో మైకులు మౌనం దాల్చానున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచార సమయం ఉండడంతో మున్సిపాలిటీల్లో రాజకీయం వేడెక్కింది. బరిలో ఉన్న ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా గెలుపు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆదివారం కావడంతో ఓటర్లను ఆకర్షించడానికి మాంసం, మద్యం, కూల్‌డ్రింక్స్, బాస్మతి బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎన్నికల నిఘా బృందాలు, పోలీస్ నిఘా ఉన్నప్పటికీ రెండు మున్సిపాలిటీల్లో దావతుల జోరు.. మద్యం పంపిణీతో ప్రచారం హోరుగా మారింది.

**ప్రలోభాల ప్రయత్నాలు..**
ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో రెండు మున్సిపాలిటీలో అభ్యర్థులు చివరి ప్రయత్నంగా ప్రలోభాలకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే ఓటర్ల ఫోన్ నంబర్లు సేకరించుకున్న అభ్యర్థులు నేరుగా డబ్బులు వారికే అందించే విధంగా ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చర్చించుకుంటున్నారు. చివరి రెండు రోజులు మద్యం, నగదు పంపిణీపైనే అభ్యర్థులు దృష్టి పెట్టిన నేపథ్యంలో పోలీస్ నిఘాను పెంచారు.

**లేబర్ అడ్డాలు ఖాళీ..**
మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార పర్వం చివరి అంకానికి చేరుకుంది. కేవలం రెండు రోజులే ప్రచారానికి గడువు ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని

- మిగతా 2లో..

# చేయి గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

- కామారెడ్డి గడ్డపై షబ్బీర్ అలీ మున్సిపల్ ఎన్నికలప్రచారం
- విపక్షాలపై విమర్శల గర్జన
- బిఆర్ఎస్ అవినీతి అడ్డా.. బిజెపి విభజన రాజకీయాల క్రీడ



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 8. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి పట్టణంలోని 8, 12, 31, 33, 34, 35, 36, 37 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి

- మిగతా 2లో..

# కెసిఆర్ పాలనలోనే సంక్షేమం

- కాంగ్రెస్‌వి అన్నీ అబద్ధపు వాగ్దానాలే
- బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యం
- 12 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు
- భీంగల్ మున్సిపాలిటీ ప్రచార సభలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ

2 లో



# చివరి దశకు ప్రచారం

ముమ్మరం చేయదానికి జనం కోసం నానా తంటాలు పడుతున్నారు. మున్సిపాలిటీల్లో ప్రచారానికి జనం దొరకక లేబర్ అడ్డాలపై గ్రామీణ ప్రాంతాల కూలీలను ప్రచారానికి ఉపయోగిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధానంగా పోటాపోటీగా ప్రచారం జరుగుతోంది. అభ్యర్థులు తమ ప్రాబల్యాన్ని చాటుకోవడానికి భారీ జన సమీకరణతో ప్రచారం చేస్తున్నారు. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు రాజకీయ కూలీల కోసం భారీగా ఖర్చు పెడుతున్నారు.. ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతో పాటు రూ.500 ఇస్తున్నారు. పురుషులకు అదనంగా మద్యం అందిస్తున్నారు. పట్టణాలకు భవన నిర్మాణాలు, ఇతర పనుల కోసం వచ్చే కూలీలను లేబర్ అడ్డాల నుంచి ప్రచారానికి పార్టీలు తీసుకుని వెళ్తుండడంతో రోజువారి పనులకు బ్రేక్ పడింది. రోజు కూలి పని దొరకని వారికి ఎన్నికల ఉపాధి ఊరటనిస్తున్నా అనేక పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్డుల్లో ఉండే మహిళలు కూడా బీడీలు, దుస్తులు కుట్టడం వంటి పనులను వదిలి ప్రచారానికి వెళ్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి అభ్యర్థులు చేస్తున్న ప్రయత్నాలు ఎలా ఉన్నా కొందరు అభ్యర్థులకు ప్రచారానికి కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి కూడా సిద్ధపడి ప్రచారానికి పిలుస్తున్నారు. అభ్యర్థులు మాత్రం గెలుపే లక్ష్యంగా ఖర్చుకు వెనకాడడం లేదు.

# కెసిఆర్ పాలనలోనే సంక్షేమం





భీమ్‌గల్, ఫిబ్రవరి 08: ప్రజాజ్యోతి

భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గం, ముఖ్యంగా భీమ్‌గల్ ప్రాంతం అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని అన్నారు.

ప్రశాంత్ రెడ్డి నాయకత్వం నియోజకవర్గానికి గర్వకారణం...

స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అంకితభావాన్ని మహమూద్ అలీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రశాంత్ రెడ్డి కేసీఆర్ కు అత్యంత ఆప్తుడు. అసెంబ్లీలో ఆయన పోషించిన పాత్ర నియోజకవర్గానికి గర్వకారణం. గంగా జమున తహజీబ్ (మత సామరస్యం) కి ఆయన నిదర్శనం. ప్రజల కష్టాలను తీర్చడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు" అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వి అన్నీ అబద్ధపు హామీలే!

కాంగ్రెస్ పార్టీ గతంలో 42 ఏళ్ల పాటు పాలించినా మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించిందని అలీ విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల్లోనే కేసీఆర్ గారు 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి 1,40,000 మంది పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు కావడం లేదని, ప్రజలను మోసం చేయడమే ఆ పార్టీ నైజమని మండిపడ్డారు.

బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

భీమ్‌గల్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న 12 మంది బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. షాదీ ముబారక్, రైతు బంధు వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ఒకప్పుడు ఆడపిల్ల పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు అప్పుల పాలయ్యేవారని, కానీ కెసిఆర్ 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాల ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి మేనమామలా అండగా నిలిచారని గుర్తు చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండలో ఫ్లోరోసిస్ సమస్య, మహబూబ్‌నగర్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. "నీరు అందించకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని" అసెంబ్లీలో సవాల్ చేసి మరీ అమలు చేసిన దమ్మున్న నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.

గతంలో పవర్ హాలిడేలతో పరిశ్రమలు మూతపడేవని, కానీ ఇప్పుడు తెలంగాణ విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిందని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం మన విజయమని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తులం బంగారం, రూ.4000 పెన్షన్ అంటూ అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నేడు ఆ హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారీ ఒప్పందాలతో ప్రజలను వంచిస్తున్నాయని ఆరోపించారు.

భీమ్‌గల్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న 12 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి ఆగకూడదంటే బిఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు నవీద్ ఇక్బాల్, మొయిజ్ భాయ్, తాహెర్, అహ్మద్,బీఆర్ఎస్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# చేయి గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం



ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు.

అబద్ధాల బిఆర్ఎస్. విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు.

కాళేశ్వరం వారి ఏటీఎం.. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు.

పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి.

నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది.

ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది," అని షబ్బీర్ అలీ విమర్శించారు.బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు

బిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి.

బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.

ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా.సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు.మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి.ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 3 రోజులు లిక్కర్ షాపులు బంద్

తెలంగాణ లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల, 11, 13, 16 తేదీల్లో లిక్కర్ షాపులు పూర్తిగా బంద్ కానున్నట్లు సమాచారం.

ఎన్నికల నిబంధనలు రేపటి సాయంత్రం నుంచే అమలులోకి

ఇక ఈ నెల, 11న ఎన్నికలు, 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. ఎన్నికల నిబంధనలు రేపటి సాయంత్రం నుంచే అమలులోకి వస్తాయని ఎన్నికల అధికారులు తెలిపారు. 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.



# ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రోడ్‌షో





## – 12 కి 12 వార్డులు కాంగ్రెస్ విజయం ఖాయం

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 8. (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన రోడ్‌షో ప్రజల అపూర్వ స్పందనతో విజయవంతంగా ముగిసింది. ఈ రోడ్‌షోకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు, జిల్లా నాయకులు, అలాగే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ రోడ్‌షోలో, ఎల్లారెడ్డి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లారెడ్డి పట్టణంలోని 12 వార్డుల్లో 12 వార్డులు కాంగ్రెస్ పార్టీనే గెలిపిస్తామని ప్రజలు ఘనంగా ప్రతిజ్ఞ చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా మంత్రి అజహరుద్దీన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని తెలిపారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు, 100 ఎకరాల విస్తీర్ణంలో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ వంటి కీలక ప్రాజెక్టులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అదే విధంగా ఇద్గా ప్రాంగణానికి కంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం మైనారిటీ వర్గాల నుంచి విశేష స్పందనను పొందింది. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే అభివృద్ధికి ఓటు వేయడమేనని స్పష్టంగా పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి సరైన అభివృద్ధిని చూడలేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. అమృత్ 2.0 పథకం కింద 35 కోట్ల రూపాయలతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం జరుగుతోందని, రోడ్డు కనెక్టివిటీ మెరుగుపడిందని, విద్యా రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అలాగే ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద 3500 ఇళ్లు పేదలకు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.

ఈ రోడ్‌షోకు ఎల్లారెడ్డి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల నినాదాలు, విస్తృత మద్దతుతో ఈ రోడ్‌షో ఘన విజయాన్ని సాధించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# మావోయిస్టు నేత మృతి

## – సంతాపం తెలిపిన పలువురు నేతలు



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి)**

దండకారణ్యంలో రక్తపు మడుగులో కామారెడ్డి జిల్లా నేత ప్రభాకర్

ఛత్తీస్‌గఢ్ -మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన పోరులో ఒక జవాన్ సహా ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో గడ్చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి, తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు చెందిన ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి చందర్‌రావు అలియాస్ మృతి చెందారు. ఫోదేవాడ సమీప అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు గడ్చిరోలి అటవీ ప్రాంతంలో పోలీసు బలగాలు మూడు రోజులుగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం రాత్రి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించగా, శుక్రవారం ఉదయం మరో నలుగురి మృతదేహాలు లభ్యమైనట్టు గడ్చిరోలి పోలీసులు తెలిపారు.

ఎన్‌కౌంటర్‌లో దీపక్ చిన్నా మడావి, జోగా మడావి అనే ఇద్దరు జవాన్లకు బుల్లెట్ గాయాలయ్యాయి. వారిని హెలి కాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించారు. వీరిలో దీపక్ చనిపోయారు. ఘటనా స్థలంలో మూడు ఏకే-47 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. కాగా, ఒడిశా మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు నిరంజన్ రౌత్ అలియాస్ నిఖిల్, ఆయన భార్య రష్మీరా లెంక అలియాస్ ఇందుతోపాటు 19 మంది మావోయిస్టులు శుక్రవారం ఆ రాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. నిరంజన్ రౌత్, రష్మీరా దంపతులపై రూ.55 లక్షల చొప్పున రివార్డు ఉంది. గడ్చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి, పశ్చిమ సబ్‌జోనల్ బ్యూరో సభ్యుడు లోకేటి చందర్‌రావు(61) స్వస్థలం కామారెడ్డి జిల్లా ఇస్రోజివాడి గ్రామం. మూడున్నర దశాబ్దాల క్రితం అప్పటి పీపుల్స్‌వార్‌లో చేరి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా దళ కమాండర్‌గా, జిల్లా కమిటీ సభ్యుడిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత అడవి తల్లికి అంకితమై దండకారణ్యానికి వెళ్లారు.



చందర్ భార్య సులోచన కూడా భర్తతో కలిసి అడవి బాట పట్టారు. వారి కుమారుడు రమేశ్, కూతురు లావణ్య కూడా 2009లో మావోయిస్టు పార్టీలో చేరారు. సులోచన 8 ఏళ్ల క్రితం అనారోగ్యంతో దండకారణ్యంలో మరణించారు. కుమారుడు రమేశ్ ఇటీవల లొంగిపోగా, కుమార్తె లావణ్య ఛత్తీసగఢ్‌లో అరెస్టయ్యారు. భారీ పెద్ద మొత్తంలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన లోకేటి చందర్రావు మృతిపై గ్రామంలో ఆదివారం పడకల్ స్వామి అంత్యక్రియలు ఘనంగా జరిగాయి ప్రజా సంఘ నాయకులు వివిధ నాయకులు ప్రధాన వీధుల గుండా తమ ఆటపాటలతో పార్థివ దేహాన్నికామ్రేడ్ స్వామి పార్థివ దేహాన్ని అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు విషమచాయలు అలమటించాయి. ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి సర్పంచ్ మల్లేష్ రామిరెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



**సదాశివనగర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదాశినగర్ మండల కేంద్రానికి ఇప్పటివరకు వందకు పైగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా స్థానికంగా అర్హులైన వారిని ఎంపిక చేసి పార్టీలకతీతంగా అందజేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు పోతరాజు రజిత, ధప్పువిజయ, మర్కంటి లక్ష్మి, ఆస ఈరవ్వ, చిందం బాలరాజ్, చిందంగౌరీ లకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మా గ్రామానికి వందకు పైగా ఇందిరమ్మ ఇల్లు అందించిన ప్రజా ప్రభుత్వానికి గౌరవ శాసనసభ్యులు మదనన్న గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జగ్గ బాలరాజ్, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆససురేష్, నాయకులు అర్జున్, చిన్నమనిరాజయ్య, రవి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**సదాశివనగర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వహించిన అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో విద్యార్థులు తరుణిక అబాకస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం, వేదిక్ మ్యాథ్స్ విభాగంలో సుదీప్నా రెడ్డి, కసన దాస్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది వారికి ట్రైనింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల రెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ అభినందించారు

# కబడ్డీ పోటీల్లో గుర్జాల్ విద్యార్థినుల ప్రతిభ

**గాంధారి, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న గుర్జాల్ గ్రామానికి చెందిన విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ కబడ్డీ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయంతో పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగారం, ఉప సర్పంచ్ వీణ--సురేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ తదితరులు విజేతలైన విద్యార్థినులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. క్రీడలతో పాటు విద్యలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



# గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

గర్గుల్ గ్రామంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం2001--2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికగర్గుల్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2001--2002 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సంవత్సరాల తరబడి విడిపోయి ఉన్న స్నేహితులు మళ్లీ కలుసుకుని ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల రోజుల్లో ఎదురైన అనుభవాలు, గురువులు అందించిన మార్గనిర్దేశం, సహపాఠులతో గల అనుబంధాన్ని పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ జీవితానికి పునాది వేసిన పాఠశాల అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు, పాఠశాల సదుపాయాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచకం, స్నేహబంధాల పునరుద్ధరణ వంటి అంశాలు ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ



సమ్మేళనం ద్వారా పాత స్నేహాలు మరింత బలపడగా, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు. గర్గుల్ గ్రామంలో జరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అందరిలోనూ ఆనందోత్సాహాలను నింపింది.

# గాంధారిలో శ్రీ భోగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

## ఫిబ్రవరి 8 నుంచి 16 వరకు అఖండ హరినామ సప్తాహ 38 వ వార్షికోత్సవము

**గాంధారి, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ భోగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అఖండ హరినామ సప్తాహ 38వ వార్షికోత్సవాన్ని ఫిబ్రవరి 8 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సంతోష్ అప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిత్య కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు కాకడ పూజ, మధ్యాహ్నం 12 గంటలకు ఘాతా భజన, సాయంత్రం 6 గంటలకు హరిపాఠ్, రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు హరికీర్తన భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 8 ఆదివారం కలశ పూజతో పాటు సప్తాహ ప్రారంభం జరుగుతుందని, ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం ఘాతా పూజ నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం రోజు ఉదయం 7 గంటల నుంచి దిండి ఊరేగింపు, ఉదయం 11 గంటలకు గోపాల కాల కీర్తన, మధ్యాహ్నం 2 గంటలకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు.



# త్రిలింగ రామేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.70 వేలు విరాళం

**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి8(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో ప్రముఖ శైవ క్షేత్రమైన త్రిలింగ రామేశ్వర ఆలయాన్ని ఆదివారం హైకోర్టు సీనియర్ న్యాయవాది పామిడి గంటం శ్రీ రఘురాం కుటుంబ సభ్యులతో దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు.సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర గల త్రిలింగ రామేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అద్భుత చరిత్ర కలిగిన దేవాలయాన్ని పునర్జీవనం కోసం పాటుపడుతున్న దేవాలయ కమిటీ సభ్యులను, గ్రామస్తులను ఆయన అభినందించారు.అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.70 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.ఆలయం అభివృద్ధికి విరాళం అందించిన పామిడి గంటం శ్రీ రఘురాం దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండూర్, అక్కంపల్లి గ్రామ సర్పంచులు భూమా యాదగౌడ్, వెంకాగౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గడ్కోల్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద సీసీ రోడ్డు, డ్రైనేజీల పనులకు శ్రీకారం

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంధ్ర లతా శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న ఈ పనులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాప గంగారెడ్డి, తలారి హేమంత్, భూక్య గంగాధర్, అఖిల్ వెల్మ, భానుచందర్, కలిగోట సర్సారెడ్డి, జెసి బాలయ్య, సామ రమేష్ రెడ్డి, లింగంపల్లి పోచయ్య, తలారి విజయ, మేకల సుమన్‌తో పాటు నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గాంధారిలో ఒక ఇంటికి తాళాలు పగలగొట్టి దొంగతనం

**బంగారం, వెండి వస్తువులు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు**



**గాంధారి, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం తాళాలు పగలగొట్టి దొంగతనం జరిగిన ఘటన కలకలం రేపింది. మండల కేంద్రానికి చెందిన మద్దెల వనిత తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం బిచ్కుంద మండలం లచ్చన్ గ్రామానికి చెందిన తన మామ గోవర్ధన్ మృతి నేపథ్యంలో అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లారు.ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో మద్దెల వనిత ఇంటి పక్కన నివసిస్తున్న మద్దెల శ్రావణ్‌కుమార్ ఫోన్ ద్వారా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నట్లు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న వనిత వెంటనే లచ్చన్ గ్రామం నుంచి గాంధారికి చేరుకుని ఇంటిని పరిశీలించగా, ఇంట్లోని దాదాపు ఒక తులం బంగారం, 120 తులాల వెండి వస్తువులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి తీసుకెళ్లినట్లు గుర్తించారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

## సీఎం కప్ ఫుట్బాల్ పోటీ ఫైనల్



ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా


**రామారెడ్డి ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలలో భాగంగా 2025 సీఎం కప్ నేడు రామారెడ్డి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామారెడ్డి పెరేడ్ గ్రౌండ్లో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు, క్రీడాకారులు పాల్గొనాలని తెలిపారు.

## బీడీ కార్యాలయాలకు సమ్మె నోటీసులు

**ధర్పల్లి :ఫిబ్రవరి/08 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బీడీ కార్ఖానాలకు సమ్మె నోటీసులు అందజేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు గద్దం మోహన్ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు మండలంలోని దేశాయ్, చార్ బాయ్ ,టెలిఫోన్, బిడి ప్రధాన కార్యాలయాలకు వెళ్లి ఈ నోటీసులు ఇచ్చారు. ఈనెల 12న జరగబోయే దేశవ్యాప్తంగా సమ్మెకు యాజమాన్యాలు సహకరించాలి కార్మికులు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# ఇష్టపడి చదివితేనే రేపటి భవిష్యత్





**మోర్తాడ్ ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి)**
మారుతున్న ప్రపంచంలో సాంకేతికతలో కొత్త పుంతలు వస్తున్న వేళ ఇష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బోండ్ల రాజేందర్ అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం మోర్తాడ్ లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులకు రాజేందర్ ప్రేరణాత్మకమైన విలువలతో కూడిన విషయాలపై అవగాహన కల్పించారు. నేడు విద్యా విధానాలతో పాటు భోదన పద్ధతులు కూడా మారుతున్నాయని ఇలాంటి పరిస్థితులలో ప్రతీ ఒక్కరు తాము నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా సమయం కేటాయించుకోవాలని అన్నారు. సెలఫోన్ లకు ఎంత దూరంగా వుంటే ఫలితం అంత త్వరగా పొందవచ్చని అన్నారు. పిల్లల సర్వతో ముఖాభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఎంతో తపన పడతారని, వారి చెమట కష్టాన్ని గుర్తెరిగి అడుగు ముందుకు వేయాలని సూచించారు. ప్రపంచంలో ఎందరో మహనీయులు ముందుగా కష్టాల నుండే ముందడుగు వేశారని చరిత్ర ఇదే చెప్పుతుందని అన్నారు. ఎందరో మహనీయుల జీవిత గాథలను ఉదాహరణంగా చెబుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రానున్నది పరీక్షల సీజన్ కాబట్టి ప్రతీ ఒక్కరు ప్రణాళిక బద్ధంగా సమయాన్ని కేటాయించుకుంటూ చదువుతే ఆశించిన మంచి ఫలితాలు పొందవచ్చని అన్నారు. చదువుతోపాటు ఆధునిక నైపుణ్యాలపై పట్టు పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ విజయ స్ఫూర్తి కార్యక్రమానికి ఆర్మూర్ డివిజన్లోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 250 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు పెన్నులు ఇతర పరీక్ష సామాగ్రి ని నిర్వాహకులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శిరిసినహల్ నంబుల గిరి, బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ఫౌండర్ డాక్టర్ షేక్ షఫీ, సెక్రటరీ మీసిమి రవీందర్, ట్రెజరర్ జువ్వి హరీష్ కుమార్, మోర్తాడ్ మండల అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు

# భీమ్గల్ మున్సిపల్‌ను మార్పు చేద్దాం ఓటు మీరు వెయ్యండి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 8**
నిజామాబాద్ జిల్లాభీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ తరఫున కోటగిరి విజయ బాలగంగాధర్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంగల్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్ గా పేరు తెస్తానని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తానని భీంగల్ పట్టణానికి కోర్టు తీసుకొని వచ్చే క్రమంలో ముందున్నానని అభివృద్ధిలో సిసి రోడ్లు డ్రైనేజీ వాటర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు తీసుకొని వచ్చానని 4 వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి కౌన్సిలర్ గా ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.4 వ వార్డ్‌లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపాలిటీ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. కోటగిరి విజయ బాల



గంగాధర్‌కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. కోటగిరి విజయ బాలగంగాధర్ ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పార్టీని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

# సిరికొండ మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు రంగురంగుల బోనాలతో పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.
ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే బోనాల పండుగలు గ్రామ ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. రానున్న మంగళవారం ఎల్లమ్మ పండుగను కూడా బోనాలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.
తాడిచెట్టు ఎక్కే కార్మికులను, వారి కుటుంబాలను చల్లగా చూసి రక్షించాలని, గౌడ కులస్తులందరినీ ఎల్లమ్మ దేవత కాపాడాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో సుఖశాంతులు, మంచి వర్షాలు, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఎల్లమ్మ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేవత ఆశీర్వాదాలు పొందాలని, ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ బోనాల పండుగ సిరికొండలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చేపూరి పెద్దరాజు, క్యాషియర్ మందాపురం రామ గౌడ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఎదురు గట్ల రామస్వామి గౌడ్, అంగూర్ గణేష్ గౌడ్, రంగు రామా గౌడ్, చేపూరి రాజు, చేపూరి రాజేందర్ గౌడ్, తాళ్ల రాజా గౌడ్, చేపూరి రాజభద్ గౌడ్, చేపూరి లక్ష్మీనారాయణ గౌడ్, మొండే గౌడ్, శివ గౌడ్, రాకేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్, వాల్మీకి గౌడ్, నవీన్ గౌడ్, రాజేందర్ గౌడ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అబాకస్ ఛాంపియన్షిప్ మొదటి బహుమతి సాధించిన ఆరాధ్య




**ధర్పల్లి :ఫిబ్రవరి /8 (ప్రజా జ్యోతి)**
విశ్వం ఎడ్యుటెక్ వారు ఈరోజు నిర్వహించిన హైదరాబాద్ రాష్ట్రస్థాయి అబాకస్ ఛాంపియన్షిప్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థి ఆరుట్ల ఆరాధ్య ఐదవ తరగతి విద్యార్థిని, ఇకముందు జరగబోయే జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. విశ్వం ఎడ్యుకేట్ వారి చేతుల మీదుగా మొదటి బహుమతి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. దీనికి సహకరించిన పాఠశాల యాజమాన్యం కల్లెడ రాజు రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు..

## పెద్ద వాల్గోట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో గౌడ గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ మాత నూతన ఆలయ నిర్మాణానికి ఆదివారం భక్తిశ్రద్ధలతో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో ఉట్టిపడగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాములు పాల్గొని ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు. గౌడ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ మాత ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడమే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడే కేంద్రంగా నిలవనున్నదని తెలిపారు.మండల గౌడ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, యువత అంతా ఆలయ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. రేణుక ఎల్లమ్మ మాత ఆశీర్వాదాలతో గ్రామంలో సుఖశాంతులు, అభివృద్ధి నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు.

## విద్యావంతుడిగా 23 వ వార్డులో పోటీ చేస్తున్న గెల్పించండి

**ఆర్మూర్, ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి)**
గత 30 ఏళ్లుగా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో అభివృద్ధి కుంటుపడిందని, ఉన్నత విద్యావంతుడిగా చదివి రాజకీయాల్లోకి 23వ వార్డు మున్సిపల్ ఎన్నికల బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్నానని డాక్టర్ గుర్రం అభిషేక్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా డాక్టర్ వృత్తిలో ఉండి సేవా మార్గం ఎంచుకున్నట్లే, రాజకీయాల్లో కూడా ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నా నాకు అవకాశం ఇచ్చి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. మా తండ్రి బొంబాయి నర్సయ్య ఆశయాలకు అనుగుణంగా సేవే మార్గంగా పనిచేస్తానని వార్డు ప్రజలతో ముమ్మర ప్రచారం చేస్తున్నారు.వార్డు ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చెప్పారు.



# ఓటు మీరు వెయ్యండి మార్పు చేద్దాం

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7**

నిజామాబాద్ జిల్లాభీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ తరఫున శ్రీమతి పర్స కుశలత అనంతరావు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంగల్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్ గా పేరు తెస్తానని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తానని భీంగల్ పట్టణానికి కోర్టు తీసుకొని వచ్చే క్రమంలో ముందున్నానని అభివృద్ధిలో సిసి రోడ్లు డ్రైనేజీ వాటర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు తీసుకొని వచ్చానని 4 వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి కౌన్సిలర్ గా ప్రజలు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

2వ వార్డ్‌లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపాలిటీ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు.శ్రీమతి పర్స కుశలత అనంతరావు



కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. శ్రీమతి పర్స కుశలత అనంతరావు ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పార్టీని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

# రైతులకు యూరియా సరఫరా కోసం 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

## కొత్త విధానంలో యూరియా పంపిణీ సిరికొండ మండల రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి టి నర్సయ్య

**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 8 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా సరఫరాను మరింత సులభతరం చేయడానికి 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'ను అందుబాటులోకి తీసుకువచ్చింది. సిరికొండ మండలంలోని రైతులు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తప్పనిసరిగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

యాప్ ఓపెన్ చేసిన అనంతరం 'రైతు లాగిన్' ఆప్షన్‌ను ఎంచుకొని రైతు మొబైల్ నెంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. అనంతరం పట్టాదార్ పాస్‌బుక్ నెంబర్ నమోదు చేసి పంట వివరాలను నమోదు చేయాలి.పంటల వారీగా వరి పంటకు మూడు యూరియా బ్యాగులు, మొక్కజొన్న పంటకు ఐదు బ్యాగులు చొప్పున సరఫరా చేయనున్నారు. ఒక ఎకరం లోపు ఉన్న రైతులకు యూరియాను ఒకేసారి అందజేయనుండగా, ఎకరం నుంచి ఐదు ఎకరాల రైతులకు రెండు దఫాలుగా,ఐదు నుంచి 20 ఎకరాల వరకు ఉన్న రైతులకు మూడు దఫాలుగా,20 ఎకరాలకుపైగా ఉన్న రైతులకు నాలుగు దఫాలుగా యూరియా సరఫరా చేయనున్నారు.



మండలంలో ఏ డీలర్ లేదా సహకార సంఘం వద్ద ఎంత యూరియా నిల్వ ఉందో వివరాలు యాప్‌లో కనిపిస్తాయని అధికారులు తెలిపారు. అందులో రైతులు తమకు అనుకూలమైన డీలర్ లేదా సొసైటీ వద్ద యూరియాను బుక్ చేసుకొని తీసుకోవచ్చన్నారు. బుక్ చేసుకున్న యూరియా బ్యాగులను 24 గంటల లోపు సంబంధిత డీలర్ లేదా సొసైటీ వద్ద తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

మండలంలోని రైతులందరూ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకొని, యూరియాను యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకొని పొందాలని వ్యవసాయ శాఖ అధికారి టి. నర్సయ్య కోరారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు






**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 8 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, నిజామాబాద్ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, భీంగల్ పట్టణాలలోని ప్రధాన రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, అలాగే సున్నిత ప్రాంతాల్లో పోలీస్ బలగాలు పాదయాత్రగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఎన్నికల సందర్భంగా ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాల ద్వారా ఎన్నికల వేళ ప్రజల్లో భద్రతా భావం, నమ్మకం మరింత పెరుగుతుందని, పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలలో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, క్యూఆర్‌టీ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది, సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## అభ్యర్థి శేవ్వ అశోక్



**భీమ్ గల్ ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి**

భీమ్ గల్ మున్సిపల్ ఎన్నికలలో 1 వ వార్డ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనని ఓటు వేసి ఆశీర్వధిస్తే వార్డుని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ అభ్యర్థి శేవ్వ .అశోక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వార్డులో ఇంటింటికి కలియతిరుగుతూ ఓటును అభ్యర్థించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీఆర్ఎస్ పాలనలో భీంగల్ పట్టణం ఎంతో అభివృద్ధి చెందింది అని ఇంకా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ,ప్రశాంత్ రెడ్డి సహకారంతో వార్డును అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు. కేవలం ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని. తనను ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ నెల11 న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి తనను బారి మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

## ఆదరించి మరో అవకాశం ఇవ్వండి.



**భీమ్‌గల్ ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి**

ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భీమ్‌గల్ 3వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి మూత లింబాద్రి కి మరో సారి అవకాశం ఇవ్వాలని వార్డు బీఆర్ఎస్ నాయకులు ఆయన మద్దతుదారులు పసుల. నితీశ్, పాపరాయుడు,కుమ్మరి.నిఖిల్,మూత బద్రి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 3వ వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ఉత్సాహంగా పర్యటిస్తూ ప్రచారం చేపట్టారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మూడవ వార్డులో రోడ్డుతో పాటు వార్డ్ లో మౌలిక వసతులు కల్పించి వార్డ్ అభివృద్ధికి పాటుపడిన నిస్వార్థపరుడు మూత లింబాద్రి కి మరొసారి అవకాశం ఇవ్వాలని, వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య పరిస్కారనికి కృషిచేస్తాడాని వారు హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి లింబద్రిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.వారి వెంట మూత లింబాద్రి ,సతీమణి మాజీ కౌన్సీలర్ మూత.లత తో పాటు తదితరులు ఉన్నారు

## కౌన్సిలర్ గా గెల్పించండి వార్డ్ ప్రజలకు సేవా చేస్తా



**ఆర్మూర్,పిబ్రవరి 8(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మున్సిపల్ లోని 9 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్టీ గా ఎనోక్ పాల్ (బబ్లు)వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.వార్డ్ ప్రజలు నన్ను గెల్పిస్తే వార్డును అభివృద్ధి చేస్తా నని విద్య వైద్యం పై నా ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఒక్కసారి కొత్త వ్యక్తి కి అవకాశం ఇవ్వండి అని వార్డ్ ప్రజలను కోరారు. ప్రజలు అలోచించి ఓటు వేయాలనిఒక మంచి వ్యక్తి ని ఎన్నుకునే అవకాశం మికు వచ్చింది వార్డ్ ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తు కు ఓటు వేసి గెల్పించాలని కోరారు.

